
ప్రథమ అధ్యక్షత్వ సందేశము, ఏప్రిల్ 2017



అధ్యక్షులు డీటర్ ఎఫ్. ఉఖ్‌డార్ఫ్ చేత
ప్రథమ అధ్యక్షత్వములో రెండవ సలహాదారులు

# నీతిమంతుడు విశ్వాసము మూలముగా జీవించును

## యూదుల గురువు మరియు సబ్బులు తయారుచేసేవాడు

దేవుడంటే నమ్మకములేని సబ్బులు తయారుచేసే ఒకని గురించి పాత యూదుల కథ కలదు. ఒకరోజు అతడు ఒక యూదుల గురువుతో కలిసి నడుచుచూ "నాకు ఒకవిషయం అర్థం కావడంలేదు. వేల సంవత్సరాలనుండి మనం మతాన్ని కలిగియున్నాము. కాని ఎక్కడ చూసినా కీడు, అవినీతి, మోసము, అన్యాయము, బాధ, ఆకలి మరియు హింస ఉన్నాయి. మతము ప్రపంచాన్ని ఏమాత్రము బాగుచేసినట్లుగా లేదు. కాబట్టి దానివలన ఏమి ప్రయోజనము? అని నేను అడుగుచున్నాను."

ఆ యూదుల గురువు కొంతసేపు జవాబు ఇవ్వలేదు కాని ఆ సబ్బుల తయారుచేసే వానితో కొంతదూరం నడిచాడు. చివరకు వారు ఒక ఆటస్థలానికి వచ్చారు, అక్కడ పిల్లలు దూళితో కూడిన ఆ ప్రదేశములో మట్టిలో ఆడుకుంటున్నారు.

"నాకు ఒక విషయం అర్థంకాదు" అని ఆ యూదుల బోధకుడు అన్నాడు. "ఆ పిల్లల్ని చూడు. మనం వేలసంవత్సరాలనుండి సబ్బులను కలిగియున్నాము, కాని ఆ పిల్లలు మురికిగా ఉన్నారు. సబ్బువలన ప్రయోజనం ఏమిటి?"

దానికి ఆ సబ్బుల తయారుచేసేవాడు, "కాని గురువా, ఆ మురికి పిల్లల గురించి సబ్బును నిందించడం న్యాయంకాదు. సబ్బు యొక్క ఉద్దేశము నెరవేరాలంటే దానిని మొదట ఉపయోగించాలి" అని సమాధానం ఇచ్చాడు.

ఆ గురువు నవ్వుచూ, "సరిగ్గా చెప్పావు" అని అన్నాడు.

## మనమెలా జీవించాలి?

అపొస్తలుడైన పౌలు పాతనిబంధన ప్రవక్తను ఉదహరిస్తూ, , "నీతిమంతుడు విశ్వాసముమూలముగా జీవించును" (రోమా 1:17) అని వ్రాయుట ద్వారా విశ్వాసిగా ఉండుట అంటే ఏమిటో అని క్లుప్తముగా చెప్పెను.

ఈ సాధారణ ప్రకటనలో బలహీనమైన, ప్రభావములేని మతానికి మరియు జీవితాలను మార్చుటకు శక్తిగల దానికి మధ్య భేదాన్ని మనం అర్థం చేసుకొంటాము.

కాని విశ్వాసముమూలముగా జీవించుట అంటే అర్థం ఏమిటో గ్రహించుటకు విశ్వాసం అంటే ఏమిటో మనం అర్థం చేసుకోవాలి.

విశ్వాసము అనేది నమ్మకము కంటే ఎక్కువ. అది క్రియతో కూడిన దేవుని యెడల పూర్తి నమ్మకము.

అది కోరుకొనుట కంటే ఎక్కువ.

అది కేవలం కూర్చొని, మన తలలూపుచూ, మనం సమ్మతిస్తున్నామని చెప్పుట కాదు. "నీతిమంతుడు *విశ్వాసము మూలముగా జీవించును*" అని మనం చెప్పినప్పుడు, మన విశ్వాసము వలన మనం నడిపింపబడి, దారిచూపబడతామని అర్థము. మన విశ్వాసమునకు అనుగుణ్యముగా మన *చర్యలు* ఉంటాయి – మన దేవుని యెడల నమ్మకమైన, నిజమైన ప్రేమవలన మరియు ఆయన పిల్లలకు ఆయన బయలుపరచిన వెలకట్టలేని జ్ఞానమువలనే కాని ఆలోచనలేని విధేయత మూలముగా కాదు.

విశ్వాసము క్రియచేత అనుసరించబడాలి; లేనియెడల దానికి జీవము లేనట్లే (యాకోబు 2:17 చూడండి). అది విశ్వాసమే కాదు. దానికి ప్రంపచాన్నే కాదు ఒక్క వ్యక్తిని కూడా మార్చుటకు శక్తి కలిగియుండదు.

విశ్వాసులైన స్త్రీ పురుషులు-అనిశ్చిత, అపనమ్మకము, దుర్దశ గల సమయాలలో వారు పరిపూర్ణముగా చూడలేక, స్పష్టముగా అర్థము చేసుకోలేకపోయినప్పటికి తమ కరుణగల పరలోక తండ్రిని నమ్ముతారు.

విశ్వాసులైన స్త్రీ పురుషులు హృదయపూర్వకముగా శిష్యత్వపు మార్గములో నడుచుచు వారి ప్రియమైన రక్షకుడు యేసు క్రీస్తు యొక్క మాదిరిలో నడుస్తారు. విశ్వాసము స్ఫూర్తినిస్తుంది మరియు మన హృదయాలను పరలోకము తట్టు తిరుగుటకు మరియు ఉత్సాహముగా మన తోటివారిని చేరుకొని, లేవనెత్తి, దీవించుటకు ప్రేరేపిస్తుంది.

చర్యలేని మతము పెట్టెలో ఉండే సబ్బువంటిది. దానికి అద్భుతమైన శక్తి ఉండవచ్చును కాని అది దానికి నిర్దేశించబడిన ఉద్దేశము నెరవేర్చేవరకు మార్పు తీసుకొనివచ్చుటకు దానికి కొంచెము శక్తి మాత్రమే ఉండును. యేసు క్రీస్తు యొక్క పునఃస్థాపించబడిన సువార్త చర్యచూపించే మతము. యేసు క్రీస్తు యొక్క సంఘము నిజమైన మతమును ఇతరులకు ఆత్మీయ మరియు లౌకిక విషయాలలో సహాయము చేయడముతో పాటు నిరీక్షణ, విశ్వాసము మరియు దాతృత్వము యొక్క సందేశముగా బోధించును.

కొన్ని నెలలముందు, నేను, నా భార్య హ్యారియట్ మా

పిల్లలలో కొంతమందితో మధ్యధరా ప్రాంతములో కుటుంబ పర్యటన చేసాము. మేము కొన్ని శరణార్థ శిబిరాలను దర్శించి, యుద్ధప్రభావిత దేశాల యొక్క కుటుంబాలను కలిసాము. వారు మన విశ్వాసమునకు చెందినవారు కాదు కాని వారు మన సహోదరీ, సహోదరులు మరియు వెంటనే వారికి సహాయము కావాలి. మన సంఘ సభ్యుల క్రియాశీల విశ్వాసము ఏవిధముగా అవసతరతో ఉన్న మన తోటివారికి-వారి మతము, జాతి, విద్య ఏదైనప్పటికి- సహాయమును, ఉపశమనాన్ని, నిరీక్షణను ఇస్తుందో స్వయంగా తెలుసుకొన్నప్పుడు మా హృదయాలు లోతుగా స్పృశించబడ్డాయి.

స్థిరమైన క్రియతో కూడిన విశ్వాసము హృదయాన్ని దయతోను, మనస్సును జ్ఞానముతోను, అవగాహనతోను, ప్రాణమును శాంతి, ప్రేమతోను నింపుతుంది.

మన విశ్వాసము మన చుట్టూ ఉన్నవారిని, మనలను దీవించి, నీతిపూర్వకముగా ప్రభావితము చేయగలదు.

మన విశ్వాసము లోకమును మంచితనముతోను, శాంతితోను నింపగలదు.

మన విశ్వాసము ద్వేషమును ప్రేమగాను, శత్రువులను స్నేహితులుగాను మార్చగలదు.

నీతిమంతులు విశ్వాసముమూలముగా నడిచినప్పుడు జీవిస్తారు; వారు దేవునియందు నమ్మికయుంచి, ఆయన మార్గములో నడిచినప్పుడు జీవిస్తారు.

ఇటువంటి విశ్వాసము వ్యక్తులను, కుటుంబాలను, దేశములను మరియు ప్రపంచాన్ని మార్చగలదు.

---

ఈ సందేశమునుండి బోధన

అధ్యక్షులు ఉఖ్‌డార్ఫ్ విశ్వాసమనేది కేవలము నమ్మకము యొక్క పరిభాష కంటే ఎక్కువ. పరలోక తండ్రి మరియు యేసు క్రీస్తునందు నిజమైన విశ్వాసము చర్యను కోరును మరియు విశ్వాసముమూలముగా జీవించుట జీవితాలను, గృహాలను మార్చగల శక్తిని కలిగియున్నది. మీరు బోధించేవారు వారి వ్యక్తిగత అనుభవాలనుండి లేదా ఇతరులను గమనించడం ద్వారా వారు చూచిన విశ్వాసముమూలముగా జీవించుట వలన కలిగే దీవెనలను, శక్తిని పంచుకొనుటకు ఆహ్వానించండి. సువార్తను ఉత్తమముగా ఏవిధంగా జీవించాలో తెలుసుకొనుటకు ప్రార్థన చేయమని ప్రోత్సాహించండి.

## యువత

### విశ్వాసములో ఇతరులను సేవించుట

అధ్యక్షులు ఉఖ్‌డార్ఫ్ దేవునియందు మన విశ్వాసము "చర్యచేత అనుసరించబడాలి" అని మనకు చెప్పుచున్నారు. మన విశ్వాసము "స్థిరమైన చర్యతో జతకలిస్తే" అది "ప్రాణాన్ని శాంతితోను ప్రేమతోను . . . నింపుతుంది." ఈ దీవెన యొక్క వాగ్దానముతో, మనం మర్పును తీసుకొని రాగలము మరియు విశ్వాసముతో నిండిన సేవను చేయుటకు సమయాన్ని కేటాయించినప్పుడు దీనిని మన జీవితాలలో చూడగలము. ఉదాహరణకు, ఒక తోబుట్టువుకు ఇంటిపనిలో సహాయము కావలసినప్పుడు లేదా ఒక స్నేహితునికి అభినందన కావలసి వచ్చినప్పుడు మీకు చూపించమని ఆయనను అడగవచ్చును. అప్పుడు మీకు ప్రేరేపణ వచ్చినప్పుడు, దానిని అనుసరించుము! ఈ ప్రార్థనలు మీరు చేసినప్పుడు, ఈ సేవను అలవాటుగా మార్చుకున్నప్పుడు, మీ విశ్వాసపూరితమైన, స్థిరమైన క్రియ మీ జీవితమును మరియు ఇతరుల జీవితాలను దీవించగలదు. మీరు "వ్యక్తులను, కుటుంబాలను, దేశాలను మరియు ప్రపంచాన్ని మార్చగలదు" అని అధ్యక్షులు ఉఖ్‌డార్ఫ్ వాగ్దానము చేయుచున్నారు.

## పిల్లలు

### నమ్మకము

ఈ ప్రోత్సాహకార్యమును ఒక స్నేహితునితో ప్రయత్నించుము. మీరు వారిని నమ్మాలి మరియు వారి ఆదేశాలను జాగ్రత్తగా అనుసరించాలి.

ఒక కాగితపు ముక్కను తీసుకొని, ముఖాన్ని తెలియజేయుటకు ఒక వృత్తాన్ని గీయండి. మీ చేతితో పెన్సిల్ లేదా పెన్ను పట్టుకొని, కళ్ళుమూసుకోండి. ఈ ముఖముపై ఎక్కడ కళ్ళు, ముక్కు, నోరు మరియు తల గియ్యాలో మీ స్నేహితుడ్ని చెప్పమనండి. తరువాత కళ్ళుతెరిచి చూడండి. అది ఏవిధంగా వచ్చింది? ముఖముపై రంగులు వేసి, మళ్ళీ ఆడుటకు ఇంకొక ముఖాన్ని గీయండి.

కొన్నిసార్లు ఆదేశాలు అనుసరించడం కష్టము కావచ్చు. కాని పరిశుద్ధాత్మను వినుట ద్వారా పరలోక తండ్రిని అనుసరించుటకు ప్రయత్నించినప్పుడు, ఆయన మనకు సహాయము చేయును. మనం ఎల్లప్పుడు ఆయనను నమ్మవచ్చును.

© 2017 Intellectual Reserve, Inc చేత. All rights reserved. అ.సం.రాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదం:6/16. అనువాద ఆమోదము:6/16. *First Presidency Message, April 2017* యొక్క అనువాదము. Telugu 97924 421

# యాజకత్వ ప్రమాణము మరియు నిబంధన

ఈ పాఠ్యాంశమును ప్రార్థనాపూర్వకముగా చదివి, ఏది పంచుకోవాలో తెలుసుకొనుటకు ప్రేరేపణ కొరకు వెదకండి. ఉపశమన సమాజము యొక్క ఉద్దేశమును అర్థము చేసుకొనుట దేవుని కుమార్తెలను నిత్యజీవపు దీవెనలకు ఏవిధంగా సిద్ధపరుస్తుంది?

విశ్వాసము కుటుంబము ఉపశమనము

యాజకత్వ ప్రమాణము మరియు నిబంధన వ్యక్తిగతముగా మనకు అన్వయించబడుతుందని సహోదరీలుగా మరింత మనం తెలుసుకొన్నప్పుడు, యాజకత్వము యొక్క వాగ్దానాలు, దీవెనలకు మరింతగా మనం హత్తుకొని ఉంటాము.

పన్నెండుమంది అపొస్తలుల సమూహము యొక్క ఎల్డర్ ఎమ్. రస్సెల్ బ్యాలర్డ్ ఇలా చెప్పారు, "ప్రభువుతో పవిత్ర నిబంధనలు చేసుకున్నవారు, ఆ నిబంధనలను గౌరవించిన వారందరు వ్యక్తిగత బయల్పాటులను పొందుటకు, పరిచర్యచేయు దేవదూతలచేత దీవించబడుటకు, దేవునితో సంభాషించుటకు, సువార్తయొక్క సంపూర్ణత్వమును పొందుటకు, తండ్రి కలిగియున్న సమస్తమునకు యేసు క్రీస్తు తోటివారసులగుటకు అర్హులు." [1]

యాజకత్వ ప్రమాణము మరియు నిబంధన యొక్క దీవెనలు, వాగ్దానాలు స్త్రీ పురుషులు ఇరువురికి సంబంధించినవి. ఉపశమన సమాజము యొక్క ప్రధాన అధ్యక్షత్వములో మాజీ సలహాదారిణియైన సహోదరి షెరి ఎల్. డ్యూ ఇలా చెప్పారు, " ప్రభువు గృహములో ఉన్నతమైన విధులలో కలిగియున్న యాజకత్వము యొక్క సంపూర్ణత్వమును స్త్రీ పురుషుడు కలిసికట్టుగా మాత్రమే పొందగలరు." [2]

ఉపశమన సమాజ ప్రధాన అధ్యక్షురాలు సహోదరి లిండా కే. బర్టన్ ఈ పిలుపునిచ్చారు, "సిద్ధాంతము మరియు నిబంధనలు 84:33-44లో కనుగొనబడు యాజకత్వ ప్రమాణము మరియు నిబంధనను కంఠస్థము చేయమని నేను మిమ్ములను ఆహ్వానిస్తున్నాను. ఆవిధంగా చేయడం ద్వారా పరిశుద్ధాత్మ యాజకత్వము యెడల మీకున్న అవగాహనను పెంచి, అద్భుతమైన విధాలలో మిమ్ములను పెకెత్తునని నేను మీకు వాగ్దానము చేస్తున్నాను." [3]

ఉపశమన సమాజమునకు జోసెఫ్ స్మిత్ ఇచ్చిన సూచనలు స్త్రీలను "యాజకత్వము యొక్క విశేషాధికారాలు, దీవెనలు, బహుమానాలను పొందుటకు" సిద్ధపరచుటకు ఉద్దేశించబడినది. ఇది దేవాలయ విధుల ద్వారా నెరవేర్చబడుతుంది.

"దేవాలయ విధులు యాజకత్వ విధులు, కాని అవి స్త్రీలు లేదా పురుషులమీద మతపరమైన స్థానాన్ని ప్రోక్షించవు. ఆయన జనులు-స్త్రీలు పురుషులు- 'మహోన్నత స్థలముపైనుండి శక్తితో దీవించబడెదరు'[సి మరియు ని 38:32] [4] అనే ప్రభువుయొక్క వాగ్దానాన్ని ఈ విధులు నెరవేరుస్తాయి

## అదనపు లేఖనాలు మరియు సమాచారము

సిద్ధాంతము మరియు నిబంధనలు 84:19-40; 121:45-46; reliefsociety.lds.org

## వివరణలు

1.ఎమ్. రస్సెల్ బ్యాలర్డ్, , "Men and Women and Priesthood Power," *Liahona,* సెప్టెం. 2014, 36.

2.షెరి ఎల్. డ్యూ, *Daughters in My Kingdom: The History and Work of Relief Society* (2011), 128లో.

3.లిండా కె. బర్టన్, "Priesthood Power—Available to All," *Ensign*, జూన్ 2014, 39-40.

4.సువార్త అంశాలు, "Joseph Smith's Teachings about Priesthood, Temple, and Women," topics.lds.org.

### దీనిని పరిగణించుము

యాజకత్వ ప్రమాణము మరియు నిబంధన యొక్క వాగ్దానము చేయబడిన దీవెనలను బహుపూర్తిగా అర్థము చేసుకొని, పొందుటకు నీవేమి చేయగలవు?

© 2017 Intellectual Reserve, Inc చేత. All rights reserved. అ.సం.రాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదం:6/16. అనువాద ఆమోదము:6/16. Visiting Teaching Message, April 2017 యొక్క అనువాదము. Telugu. 97924 421.